నిధులు దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

భీమిని, ఏప్రిల్ 20 : మండలంలోని మల్లీడి మాజీ సర్పంచుపై నిధులు దుర్వినియోగం చేశారంటూ శనివారం గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2019-23 ఆర్థిక సంవత్సరం వరకు గ్రామ సభ తీర్మానం లేకుండానే పనులు చేపట్టి అవకతవకలు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన మాజీ సర్పంచుపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పండ్ల గోదాముల్లో తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్

ఏసీసీ, ఏప్రిల్ 20: మామిడి, సపోటా, తదితర కాయలు పక్వానికి వచ్చేలా చేయడానికి పరిమితంగా ఇథెప్పన్ వాడాలని ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ వాసురాం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పలు పండ్ల గోదాముల్లో మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్‌తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కొన్ని పండ్ల గోదాముల్లో పది కేజీల కాయలు పండించడానికి ఒక ఇథెప్పన్ ప్యాకెట్‌కు బదులుగా 1 నుంచి 6 ప్యాకెట్లు వాడుతున్నట్లు గుర్తించామన్నారు. అధికంగా ఇథెప్పన్ వాడడం వల్ల అవి తినే ప్రజలకు అనారోగ్యం కలిగి అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘించే గోదాములను సీజ్ చేయనున్నట్లు హెచ్చరించారు. మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మదన్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఏసీసీ, ఏప్రిల్ 20: మంచిర్యాల పట్టణంలోని రాళ్లపేట గౌతమినగర్‌లో నిర్మించిన శివపంచాయతన సహిత అభయాంజనేయ సరస్వతి సుబ్రమణ్యస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు శనివారం పాల్గొన్నారు. నూతన విగ్రహాలకు, ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను వేద పండితులు సన్మానించారు. కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణంలో ఎమ్మెల్యే

హమాలీవాడ పోచమ్మ గుడి ఆవరణలో నిర్వహించిన 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణంలో శనివారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, నల్ల మహేష్, నల్ల శంకర్, వేముల సంజీవ్, వసుంధర పాల్గొన్నారు.

వీర హనుమాన్ విజయయాత్రలో పాల్గొనాలి



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు

నస్పూర్, ఏప్రిల్ 20: మంచిర్యాల భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఈనెల 23న జరిగే వీర హనుమాన్ విజయయాత్రను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రేవెల్లి రాజలింగు అన్నారు. ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా హనుమాన్ జంక్షన్ నుంచి సాయంత్రం 4 గంటలకు యాత్ర ప్రారంభమవుతుందన్నారు. వెంకటేశ్వర టాకీస్ మీదుగా అర్చన చౌరస్తా నుంచి పోలీస్‌స్టేషన్ వరకు అక్కడి నుంచి రైల్వేస్టేషన్ మీదుగా ముఖరాం చౌరస్తా నుంచి లక్ష్మీనారాయణ స్వామి ఆలయం వరకు సాగుతుందన్నారు. హనుమాన్ భక్తులు, దీక్ష స్వాములు విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షురాలు గొట్టిపతి కనకతార, జిల్లా కార్యదర్శి వేముల రమేష్, కోశాధికారి పాదం రవీందర్, నగర కార్యదర్శి కొండపర్తి సంజీవ్, భజరంగ్ దళ్ బెల్లంపల్లి నగర అధ్యక్షుడు ఉప్పులేటి రాజేష్, కార్యకర్త బొంగోని విద్యాసాగర్ పాల్గొన్నారు.

మే డేను విజయవంతం చేయాలి



మే డే పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 20 : మే డే వేడుకలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు పేర్కొన్నారు. శనివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో మే డే పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రైవేటు పరం చేస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. మే డే స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని కూడా హరించి పని గంటలను పారిశ్రామిక వేత్తల నిర్ణయానికి వదిలేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రతీ ఒక్కరు పాటుపడాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఖలీందర్‌అలీఖాన్, ఉపాధ్యక్షుడు మిట్టపల్లి పౌలు, నాయకులు రాయమల్లు, మధు, రాకేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులు

చెన్నూరు, ఏప్రిల్ 20: అంగ్రాజ్‌పల్లి గ్రామంలోని వివేకానంద విద్యా మందిర్ పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో సీట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ పిట్టల రాజేశేఖర్, కరస్పాండెంట్ మణికంఠ తెలిపారు. పార్థుకుమార్, వర్షిణి, మనస్విని, చైత్ర, కృతిక, వర్షిత్‌రెడ్డి, వసంత హర్షిత, మనోజ్, శ్రీవిద్య, సాహిత్యం,రుత్విక్, అవినాష్, అన్వేష్, సాయికిరణ్, ధనుష్, వరుణ్ తేజలు సీట్లు సాధించినట్లు తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు.

భీమారం: మండలంలోని కొత్తపల్లి పాఠశాల విద్యార్థులు గురుకులంలో సీట్లు సాధించినట్లు ఉపాధ్యాయులు శనివారం తెలిపారు. ఐదవ తరగతిలో ప్రవేశానికి 12 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 8 మంది సీట్లు సాధించారని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



అంగన్‌వాడి కేంద్రంలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

దండేపల్లి, ఏప్రిల్ 20: పోషకాహారంతోనే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని గూడెం, దండేపల్లి ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ పొన్నం వాణి అన్నారు. అంగన్‌వాడి కేంద్రం వార్షికోత్సవం పురస్కరించుకొని కన్నెపల్లి అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకొంది. సూపర్‌వైజర్ మాట్లాడుతూ చిరుధాన్యాలతో ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడి పిల్లలకి అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీచర్లు స్వరూప, సంధ్య, గర్భిణీ, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో జోరుగా అక్రమ దందా



- జిల్లాలో పెరుగుతున్న నేరాలు
- యథేచ్ఛగా గంజాయి విక్రయాలు
- గుట్టు చప్పుడు కాకుండా మట్కా నిర్వహణ

మంచిర్యాల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రమైన మంచిర్యాల అక్రమ దందాలకు అడ్డాగా మారింది. గంజాయి విక్రయాలు జోరుగా కొనసాగుతుండగా జూదం, దోపిడీ, వ్యభిచారం నిత్యకృత్యంగా మారాయి. ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు వ్యక్తులు మంచిర్యాలను అడ్డాగా మార్చుకొని తమ చీకటి దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వ్యాపారపరంగా దినదినాభివృద్ధి చెందుతున్న మంచిర్యాలలో అంతే వేగంగా అసాంఘిక కార్యక్రమాలు పెరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మంచిర్యాలకు రైల్వేమార్గం అందుబాటులో ఉండటం, ఆవాసానికి అనుకూలంగా ఉండటంతో అసాంఘిక శక్తుల దృష్టి పట్టణంపై పడింది. జూదం, దోపిడీలు, వ్యభిచారం, గంజాయి విక్రయాలు, భూ దందాలు, నకిలీ కరెన్సీ నోట్ల తయారీ ఇటీవల వెలుగు చూసింది. అంతేకాకుండా పట్టణంలో ఒకరికి ఉగ్రవాద సంస్థ అయిన ఐఎస్‌ఐతో సంబంధాలు కలిగి ఉండటం కూడా ఇక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది. దీంతో నేరపరిశోధన సంస్థలు మంచిర్యాలపై ప్రత్యేక దృష్టిసారించాయి.

పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం

మంచిర్యాలలో మాదక ద్రవ్యాల విక్రయాలు పెరుగుతున్నాయి. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో గాంధీ పార్కు సమీపంలో గంజాయి విక్రయ అడ్డాలు ఉండగా, రైల్వేస్టేషన్ ఏరియాతోపాటు కాలేజీరోడ్, హమాలివాడ, గౌతమీనగర్, బెల్లంపల్లి, జైపూర్ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం. మహారాష్ట్ర నుంచి గంజాయిని దిగుమతి చేస్తున్న కొందరు వ్యాపారులు జిల్లా వ్యాప్తంగా అడ్డాలు ఏర్పాటు చేసుకొని విక్రయాలు సాగిస్తున్నారు.

నకిలీ కరెన్సీ ముఠా గుట్టురట్టు...

మంచిర్యాల పట్టణంలోని సున్నంబట్టి వాడలో ఓ ఇంట్లో గతంలో కొందరు నకిలీ కరెన్సీ నోట్లను తయారు చేస్తుండగా పోలీసులు అరెస్టు చేయడంతో ముఠా గుట్టురట్టయింది. సీసీసీకి చెందిన బొమ్మెన రాజశేఖర్ స్నేహితులతో కలిసి దొంగ నోట్లు తయారు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. రాజశేఖర్‌తోపాటు అతని మిత్రులు బేరం చంద్రయ్య, ముంజం సతీష్, పూదరి శ్రావన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనలో పోలీసులు రూ.50 విలువగలవి 100 నకిలీ నోట్లతోపాటు కంప్యూటర్, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకొన్నారు. మంచిర్యాలలో తయారైన నకిలీ నోట్లతోపాటు మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల నుంచి నకిలీ నోట్లను తెచ్చి ఇక్కడ చలామణి చేస్తున్నట్లు తెలుస్తోంది.

విచ్చలవిడిగా జూదం

జిల్లాలోని కొన్ని గ్రామాల్లో విచ్చలవిడిగా జూదం ఆట కొనసాగుతోంది. ఆయా ప్రాంతాల్లోని మారుమూల గ్రామాలు, మామిడి తోటలు, లాడ్జీల్లో అడ్డాలుగా జూదం ఆట సాగుతోంది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనితోపాటు ఇతర ప్రాంతాల నుంచి జూదరులు పేకాట కోసం మంచిర్యాలకు వస్తుండటం గమనార్హం. పట్టణాల్లోని లాడ్జీలతోపాటు గ్రామ శివారుల్లోని అటవీ ప్రాంతంలో నిత్యం మూడు ముక్కలాట జోరుగా సాగుతున్నట్లు సమాచారం.

తెరపైకి మట్కా నిర్వహణ

జిల్లాలో మట్కా నిర్వహణ కూడా తెరపైకి వచ్చింది. గతంలో మట్కా నిర్వాహకులపై రామగుండం కమిషనరేట్ పోలీసులు కొరడా ఝుళిపించారు. జన్నారం, మంచిర్యాల, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మట్కా నిర్వహిస్తున్నారనే పక్కా సమారంతో దాడులు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు 10 బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో దాడులు నిర్వహించి 27 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ. 2.46 లక్షల నగదు, 18 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారం క్రితం జిల్లా కేంద్రంలోని ఓ లాడ్జిలో మట్కా ఆడుతున్న పలువురిని స్థానిక పోలీసులు అరెస్టు చేయగా, లాడ్జి నిర్వాహకులపై కేసు కూడా నమోదైంది. వీటితోపాటు నకిలీ పత్తి విత్తనాల విక్రయం, అక్రమ కలప రవాణా, వ్యభిచారం కూడా జిల్లా లో పెద్ద ఎత్తున జరుగుతున్నట్లు సమాచారం. ఆయా కేంద్రాలపై కూడా గతంలో రామగుండం కమిషనరేట్ పోలీసులు దాడులు జరిపిన సందర్భాలు అనేకం ఉన్నాయి.



మట్కా రాయుళ్ల వద్ద స్వాధీనం చేసుకున్న నగుదు, సెల్‌ఫోన్లు (ఫైల్)

అభ్యర్థుల ఖర్చుల వివరాలు నమోదు చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఖర్చుల వివరాలను నమోదు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఖర్చుల పరిశీలకులు సమీర్ నైరంతర్య పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ రాహుల్‌తో కలిసి ఆర్డీవోలు, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచార కార్యక్రమాల్లో భాగంగా చేసే ప్రతీ ఖర్చును తప్పని సరిగా లెక్కించాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై అదే ఫిర్యాదులు, ప్రచారానికి అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్ణీత సమయంలోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. సరైన ఆధారాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా తరలించే నగదు, బంగారం సీజ్ చేసి ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని తెలిపారు. కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ ఈ నెల 25 వరకు నామినేషన్‌ల స్వీకరణ, 26న పరిశీలన, 29న ఉపసంహరణ, తుది జాబితా అనంతరం మే 13న పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు తగిన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల ఖర్చుల పరిశీలకులు

మూడో రోజు ఆరు నామినేషన్లు

- 13కు చేరుకున్న నామినేషన్ల సంఖ్య

పెద్దపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నామినేషన్ల మూడో రోజైన శనివారం ఆరుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు అందజేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా ఐదుగురు అభ్యర్థులు, ఒకరు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా గవ్వల శ్రీకాంత్, లింగాల లచ్చయ్య, మేకల అక్షయ్ కుమార్, జాడి ప్రేమ్‌సాగర్, మోతె నరేష్ నామినేషన్ దాఖలు చేయగా, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా కట్కూరి సందీప్ నామినేషన్ వేశారు. దీంతో ఇప్పటి వరకు నామినేషన్లు దాఖలు చేసిన వారి సంఖ్య 13కు చేరింది. ఈ నెల 21న ఆదివారం కావడంతో నామినేషన్లు స్వీకరించరు. అనంతరం 25వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు.

నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి

దండేపల్లి, ఏప్రిల్ 20: నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. శనివారం వెల్గనూర్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోల కేంద్రాల వద్ద రైతుల సౌకర్యార్థం నీడ, తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్స్, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు. తప్ప, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలకు లోబడి తేమ శాతం ఉండేలా నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకవచ్చేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. రైతులు సందేహాలు, ఫిర్యాదులకు కంట్రోల్ రూం నెంబర్ 6303928682లో సంప్రదించవచ్చన్నారు. అధికారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

అదనపు జిల్లా జడ్జి బదిలీ

ఏసీసీ, ఏప్రిల్ 20 : రాష్ట్ర వ్యాప్తంగా అదనపు జిల్లా జడ్జీలను బదిలీ చేస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల ఫాస్ట్ ట్రాక్ కోర్టు రెండవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి శ్రీనివాస్‌ను బదిలీ చేస్తూ సత్తుపల్లిలోని ఆరవ జిల్లా అదనపు సెషన్స్ జడ్జిగా పోస్టింగ్ ఇచ్చారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు



హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

నెన్నెల, ఏప్రిల్ 20: గంగారం గ్రామంలో నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ క్రతువు శనివారం వైభవంగా ప్రారంభమైంది. వేదపండితులు శ్రీపెల్లి బ్రహ్మాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. యజ్ఞశాల ప్రవేశం, మంటప పూజలు, జలాధివాస విమోచనం, షోడశోపచారములు, పంచామృతాధివాసం, చందనాభిషేకం, గాయత్రి హోమం చేశారు. గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కామెర శ్రీనివాస్, మాజి సర్పంచ్ కామెర సుధా, దుర్కి నరేష్, వెంకటేష్, కార్తీక్, కుమారస్వామి పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించకుంటే చర్యలు

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు నిబంధనలను పాటించాలని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు, అభ్యర్థులను రెచ్చగొట్టే, వ్యక్తులను కించపరిచే విధంగా పోస్టులు పెడితే కేసులు నమోదు చేయడమే కాక కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని, అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు పార్టీ కార్యకర్తలు నిబంధనలను పాటించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వెర్రబెల్లి రాజేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకర వాఖ్యలు చేసినందుకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి

నెన్నెల, ఏప్రిల్ 20: వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బారాయుడు అన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. నెన్నెల పీహెచ్‌సీలో శనివారం సిబ్బందితో సమావేశమయ్యారు. ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి వివరించారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనికి వెళ్లే కూలీలు ఉదయం పూట పని పూర్తి చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఉదయం, సాయంత్రం మాత్రమే అత్యవసర పనులు చేసుకోవాలన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు ఇంటికే పరిమితం కావాలన్నారు. తలనొప్పి, అలసట, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలుంటే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పీవో డాక్టర్ శివప్రీతమ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా సృజన్

జైపూర్, ఏప్రిల్ 20 : చెన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా టేకుమట్ల గ్రామానికి చెందిన జలంపెల్లి సృజన్ నియమితులయ్యారు. శనివారం పెద్దపల్లి పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌చార్జీ అరుణ్ వాల్మీకి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ శశివదన్‌లు నియామకపత్రం అందించారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

మట్టి పైపుల పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న మట్టి పైపుల ఉత్పత్తిదారులు

ఏసీసీ, ఏప్రిల్ 20: మట్టి పైపుల పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలని పైపుల ఉత్పత్తిదారుల అసోసియేషన్ అధ్యక్షుడు టి. వరప్రసాదరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రైవేటు హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి ఎలాంటి హానీ చేయని మట్టి పైపుల అమ్మకాలు మందగించాయన్నారు. చిన్నతరహా పరిశ్రమల కింద ఏర్పాటైన మట్టి పైపుల పరిశ్రమలు రాష్ట్ర వ్యాప్తంగా 36, జిల్లాలో 26 ఉన్నాయన్నారు. ప్రత్యక్షంగా 4 వేల మంది, పరోక్షంగా 15 వేల మంది ఉపాధి పొందుతున్నారన్నారు. జిల్లాలో పైపుల తయారీకి ముడిసరుకు మట్టి, బొగ్గు విరివిగా లభిస్తున్నాయన్నారు. గృహ నిర్మాణంలో డ్రైనేజీ పైపులుగా, మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు, గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం కోసం గతంలో మట్టి పైపులను వాడేవారన్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ పైపులను ఉపయోగిస్తున్నారని, దీంతో మట్టి పైపుల పరిశ్రమ మూతపడే పరిస్థితికి చేరిందన్నారు. మట్టి పైపుల పరిశ్రమలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. హన్మంతరావు, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రావు, తిరుపతి, గోపాల్, మల్లేశం, చారి తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న తెగుళ్లను ప్రారంభ దశలోనే అరికట్టాలి

నెన్నెల, ఏప్రిల్ 20: మొక్కజొన్న పంటకు నష్టం కలిగించే తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని ఏవో ప్రేమ్‌కుమార్ అన్నారు. శనివారం మన్నెగూడంలో పర్యటించి మక్కచేలు, కూరగాయల పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారికి సలహాలు, సూచనలిచ్చారు. మోతాదుకు మించి పురుగు మందులు, ఎరువులు వాడకూడదన్నారు. ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తెగుళ్ల ఉధృతి ఎక్కువగా ఉంటేనే రసాయన మందులను పిచికారి చేసుకోవాలన్నారు. ఏఈవో రాంచందర్ ఉన్నారు.

ఘనంగా నాగవెల్లి

భీమారం, ఏప్రిల్ 20 : భీమారంలోని కోదండరామాలయంలో సీతారాముల నాగవెల్లి కార్యక్రమాన్ని శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు.ఆలయ అర్చకుల మంత్రోచ్చారణల మధ్య పూజలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హనుమాన్ భక్తులకు బిక్ష


భక్తులకు అన్నదానం చేస్తున్న ముస్లిం సోదరులు

కాసిపేట, ఏప్రిల్ 20 : అంజనేయ స్వామి మాలధారణ భక్తులకు శనివారం కాసిపేట ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిక్ష నిర్వహించారు. కాసిపేట, ముత్యంపల్లికి చెందిన హనుమాన్ భక్తుల కోసం ఏర్పాటు చేశారు. అసోసియేషన్ నాయకుడు ఎస్కె మూర్తుజా మాట్లాడుతూ మతమేదైనా ప్రతీ ఒక్కరు మానవత్వాన్ని కలిగి ఉండడం అలవాటు చేసుకోవాలన్నారు. స్వాములకు అన్నదానం చేయడంపై స్థానికులు అభినందించారు.

ఇంద్రవెల్లి అమరులకు నివాళి

కాసిపేట, ఏప్రిల్ 20 : ఇంద్రవెల్లిలో జరిగిన కాల్పుల్లో గిరిజన రైతాంగ పోరాటంలో అసువులు బాసిన అమరులకు ఆదివాసీ తుడుందెబ్బ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఇంద్రవెల్లిలో జరిగిన పోలీసు కాల్పుల్లో ఎందరో అమాయక గిరిజనులు బలికాగా సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం దేవాపూర్‌లోని కుంరంభీం విగ్రహం వద్ద అమరులకు నివాళులర్పించారు. తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆడె జంగు, గిరిజన సంఘాల నాయకులు కొమ్ములబాపు, వెడ్మ కిషన్, పెంద్రం హన్మంతు, ఆత్రం జంగు, సంద్ర భూమయ్య, భీంరావు, లక్ష్మణ్ , సూరు, ధర్మారావు పాల్గొన్నారు.


కుంరంభీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గిరిజన సంఘాల నాయకులు

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

హాజీపూర్, ఏప్రిల్ 20: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి శనివారం బాధితుడికి అందజేసినట్లు ఎస్‌ఐ సురేష్ తెలిపారు. నంనూర్‌కు చెందిన కొమిరె తిరుపతి గుడిపేట ప్రాంతంలో మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా పోలీసులకు ఫిర్యాదుచేశాడు. సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ను గుర్తించి బాధితునికి అందజేసినట్లు తెలిపారు

ఉపాధిహామీ పనుల్లో నాణ్యత పాటించాలి


మాట్లాడుతున్న డీఆర్‌డీవో కిషన్

మందమర్రిరూరల్, ఏప్రిల్ 20: ఉపాధిహామీ పనుల్లో నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీవో కిషన్ సూచించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో మాట్లాడారు. గ్రామాలను అభివృద్ధి చేయాలని, వలసను నివారించేందుకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ప్రవేశ పెట్టిపనులను కల్పిస్తుందన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకొంటామన్నారు. అడిషనల్ డీఆర్‌డీవో దత్తారావు, ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో బీరయ్య, పాల్గొన్నారు.

కంకర పోశారు.. తారు మరిచారు


లగ్గాం- పెంచికలపేట మధ్యలో ఉన్న కంకర రోడ్డు

దహెగాం, ఏప్రిల్ 20: దహెగాం మండలంలోని లగ్గాం ఎక్స్‌రోడ్డు నుంచి పెంచికలపేట మండలం వరకు రోడ్డు కోసం కంకర వేసి దానిపై తారు వేయడం మరిచారు. దీంతో ప్రజలు ఈ కంకర రోడ్డుపై ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం జూన్‌లో రోడ్డు పనులు ప్రారంభించారు. నేటికీ పూర్తి చేయలేదు. దీంతో ఈ కంకర రోడ్డుపై నడకదారిన వెళ్లే ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ రహదారి వెంట పెంచికలపేట- దహెగాం- బెజ్జూరు మండలాల్లోని పలుగ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. లగ్గాం ఎక్స్ రోడ్డు నుంచి పెంచికలపేటకు రెండు కిలో మీటర్లు రెండు వరుసల బీటీ దారి, కల్వాడ- గెర్రె రహదారిలో 4 కిలో మీటర్లు సింగిల్ బీటీరహదారి రూ.5.76కోట్లు మంజూరు అయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. కంకరవేసి వదిలివేయడంతో ఆటోలు, ద్విచక్ర వాహనాలు పాడవుతున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు. అలాగే వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము లేచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి బీటీ రోడ్డు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పెళ్లింట విషాదం

- రోడ్డు ప్రమాదంలో వధువు తండ్రి మృతి



కమలాకర్‌రావు (ఫైల్)

ఏసీసీ, ఏప్రిల్ 20: పెండ్లి ఇంట విషాదం నెలకొంది. తెల్లవారితే కూతురు పెండ్లి బాజా మోగాల్సిన ఇంట్లో చావుబాజా మోగింది. కూతు రు వివాహాన్ని అంగరంగ వైభవంగా జరిపి అత్తారింటికి పంపాల్సిన తండ్రి రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన సంఘటన కలచి వేసింది. మంచిర్యాల పట్టణంలోని ఏసీసీకి చెందిన ఏపూరి కమలాకర్‌రావు (50) గతంలో ఏసీసీ కంపెనీలో పనిచేశారు. ఆదివారం(21న) కూతురు వివాహం జరగాల్సి ఉంది. పెండ్లికి సంబం ధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. బంధువులకు పెండ్లి పత్రికలు అందజేశారు. కాగా ఈ నెల 19న రాత్రి పెళ్లి పనుల్లో భాగంగా మంచి ర్యాల నుంచి బెల్లంపల్లికి మోటా ర్ సైకిల్‌పై వెళ్తుండగా చీకట్లో ఎదురుగా వచ్చిన బర్రెను ఢీకొని కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు మంచిర్యాల ఆసు పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లక్ష్మణ్ తెలిపారు. కమలాకర్‌రావు మృతితో వివాహం నిలిచిపోవడం కలచివేసింది.

రేషన్ బియ్యం పట్టివేత

తాండూర్, ఏప్రిల్ 20 : తాండూర్ సబ్‌స్టేషన్ వద్ద శనివారం పెట్రో లింగ్ చేస్తుండగా ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టు కున్నట్లు ఎస్‌ఐ జగదీష్ తెలిపారు. ఆటో డ్రైవర్ కొల్లూరి శ్రీనివాస్ ఆటోలో 2 క్వింటాళ్ల బియ్యం లభించిందన్నారు. పోలీసులకు బియ్యం తరలిస్తున్న సమాచారం తంగళ్లపల్లికి చెందిన ఎర్ర శ్రీనివాస్ ఇచ్చాడనే అనుమానంతో బియ్యం దందా నిర్వహించే ఫజాన బేగం, అమీనాబేగం, టీనా బేగంలు మరికొందరితో కలిసి శ్రీనివాస్ ఇంటికి వెళ్లి దాడి చేయడానికి ప్రయత్నిం చారు. శ్రీనివాస్ తప్పించుకుని తాండూర్ పోలీస్‌స్టేషన్‌కు రాగా మహిళ లు, మరికొందరు స్టేషన్‌కు వచ్చి శ్రీనివాస్‌ను అప్పగించాలని దూషిస్తూ పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని పేర్కొన్నారు. విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

వేట కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి మృతి



ప్రకాష్ (ఫైల్)

నెన్నెల, ఏప్రిల్ 20: విద్యుత్ తీగలను అమర్చి అడవి జంతువులను వేటాడాలనుకున్న ఓ వ్యక్తి.. అవే కరెంటు తీగలు తగిలి ప్రాణాలు విడిచాడు. ఈ ఘటన శనివారం మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం బొప్పారంలో జరిగింది. నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన సంద్ర ప్రకాశ్ (56) భార్య లక్ష్మితో కలిసి బొప్పారం శివారులోని ఓ రైతుకు చెందిన మామిడి తోటలో కాపలా ఉంటున్నాడు. తోటలోకి అడవి జంతువులు రావడాన్ని గమనించి వాటిని వేటాడాలని భావించాడు. తోట చుట్టూ బైండింగ్ వైర్ బిగించాడు. శుక్రవారం రాత్రి ఆ వైర్‌కు 11 కేవీ విద్యుత్ కనెక్షన్ ఇచ్చాడు. శనివారం వేకువజామున వారి పెంపుడు కుక్క తీగలకు తగిలి మృతి చెందింది. అడవి జంతువు పడిందని భావించిన ప్రకాశ్.. చీకట్లో విద్యుత్ కనెక్షన్ తొలగించే క్రమంలో తీగ చేతికి తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన భార్య.. బంధువులకు సమాచారం ఇచ్చింది. ఎస్సై ప్రసాద్, ఏఎఎఈ మల్లయ్య సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

పాత్రికేయుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మందమర్రి టౌన్, ఏప్రిల్ 20: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ పాత్రికేయుడు, దివంగత బొడ్డు రవి కుటుంబానికి మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.11 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. శని వారం స్థానిక ఒర్రెగడ్డలోని ఆయన నివాసంలో నిర్వహించిన సంవత్సరీ కానికి ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరై ఆయన చిత్రపటం వద్ద మౌనం పాటించి నివాళులర్పించారు. చందు, గాండ్ల సంజీవ్, సలామోద్దీన్, రాజ్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

రాముని అక్షింతలు పంచారు... అభివృద్ధి మరిచారు...



తిమ్మాపూర్‌లో ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

జన్నారం, ఏప్రిల్ 20: రాముని అక్షింతలను బీజేపీ నాయకులు గ్రామగ్రామన పంచారు కాని అభివృద్ధి చేసింది ఎక్కడా లేదని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. శని వారం మండలంలోని రాంపూర్, తిమ్మాపూర్ గ్రా మాల్లో ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలు, ప్రజలను కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని కోరారు. మంత్రి మాట్లాడుతూ రాముని అక్షింతలను బీజేపీ నాయకులు పంచారు కానీ ప్రజల సమస్యలు విన్నారా అని ప్రశ్నించారు. లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే మూడు సంవత్సరాలకే ప్రాజెక్టు పిల్లర్లు దెబ్బతిన్నాయని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేస్తామన్నారు. ఎన్ని కల కోడ్ ఉన్నందున ఆగస్టులో రుణమాఫీ చేస్తా మని తెలిపారు. నిరుపేదలను ఆదుకునేందుకు మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు సోనియా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపె ట్టిందని, ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందని, కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికా రంలోకి వస్తే రోజు కూలీ రూ.400 అందిస్తామని తెలిపారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ ఎంపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసినా జిల్లా ప్రజలకు చేసిందేమిలేదన్నారు. సాధారణ మహిళ టీచర్ ఆత్రం సగుణకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిం దని, ఆమెను భారీ మెజార్టీతో ప్రజలు గెలిపిం చాలన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి సుగుణ తల్లిని బూదవ్వను తిమ్మాపూర్ గ్రామంలో సన్మానిం చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ, పసివుల్లా, నాయకులు రాజశేఖర్,ఇసాక్, రాజన్న, సతీష్, శంకర్, సుధాకర్‌నాయక్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి



ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న దివాకర్‌రావు

హాజీపూర్, ఏప్రిల్ 20: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. శనివారం దొనబండ, బుద్ధిపల్లి గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలు, ఉపాధి కూలీలను కోరారు. పలువురు రైతులు తమకు రైతుబంధు ఇంకా జమ కాలేదని, రుణమాఫీ చేయలేదని మాజీ ఎమ్మెల్యేకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతులు కేసీఆర్ పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారని కానీ, కాంగ్రెస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలంటే బీఆర్ఎస్‌కు ఓట్లు వేయాలన్నారు. మాజీ సర్పంచు జాడి సత్యం, మండల అధ్యక్షుడు మొగిలి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గొల్ల శ్రీనివాస్, నాయకులు బేతు రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు సమావేశం

బెల్లంపల్లి, ఏప్రిల్ 20: ప్రభుత్వ డిగ్రీ కళాశాల అం బేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రంలో ఆదివారం ఉదయం 11 గంటలకు విద్యార్థులతో పరిచయ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కేంద్రం గౌరవ అధికారి ప్రవీణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా చంద్రబాబునాయుడి జన్మదినం



టీడీపీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

మందమర్రి టౌన్, ఏప్రిల్ 20: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సంజయ్‌కు మార్ కేక్‌కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కూటమిదే విజయం అని పేర్కొన్నా రు. బడుగు, బలహీన వర్గాలకు పెద్ద పీట వేసిందన్నారు. నాయకులు వా సాల సంపత్, జూపాక సంధ్య, కరెడ తిరుపతి, శంకర్, సత్యనారాయణ, చోటు, నర్సయ్య, రాజేష్ పాల్గొన్నారు.

జన్నారం: ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలను శనివారం మండల కేంద్రంలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, నాయకులు విజయ్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మథర్ థెరిస్సా పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 20: కన్నెపల్లిలో గల మథర్ థెరిస్సా పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని బీజేవైఎం నాయకులు శనివారం జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణ అధికారి సత్యనారాయణకు వినతి పత్రం అందించారు. జిల్లా అధ్యక్షుడు అశ్విన్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 16న పాఠశాలకు హనుమాన్ మాల ధరించిన విద్యార్థులను పరీక్ష రాయనివ్వకుండా పాఠశాల యాజమాన్యం బయట నిల్చోబెట్టి ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసిన పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు వెంకటేష్, సత్యనారాయణ , సాగర్, తరుణ్‌సింగ్, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి



మాట్లాడుతున్న గడ్డం వంశీవివేక్

కోటపల్లి, ఏప్రిల్ 20: ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని పెద్దపల్లి పార్లమెంట్ కాం గ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం పారుపెల్లి, లింగన్నపేట, అన్నారం, రాపన్‌పల్లి, వెల్మ పల్లి, బబ్బెరచిలక గ్రామాల్లో ఎమ్మెల్యే వివేక్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. పదేండ్ల పాలనలో రాష్ట్రం అంతులేని దోపిడికి గురైందన్నారు. పారుపెల్లి కాల భైరవ స్వామి ఆలయంలో వివేక్, వంశీకృష్ణలు పూజ లు నిర్వహించారు. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, నాయకులు, బాపురెడ్డి, పాల్గొన్నారు.

జైపూర్: పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపునకు ప్రతీ కార్యకర్త సైనికు నిలా పనిచేయాలని ఎమ్మెల్యే వివేక్ పేర్కొన్నారు. కాన్కూర్, ముదిగుంట, మిట్టపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, ఫయాజ్, మంతెన లక్ష్మణ్, శీలం వెంకటేశం,శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని, ఖజానా ఖాళీ చేసి అప్పుల కుప్పగా మార్చారని పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ అన్నారు. మార్కెట్ ఏరియాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రజా సేవ కోసమే రాజీకాయల్లోకి వచ్చానని తెలిపారు.

భీమారం: పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని రాష్ట్ర గొర్రె, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్య క్షుడు కొమ్ము అశోక్ యాదవ్ అన్నారు. ఖాజీపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంశీకృష్ణ ప్రజలకు సేవ చేయడానికి రాజకీయా ల్లోకి వచ్చారని ఆయనను గెలిపించాలన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు

కోటపల్లి, ఏప్రిల్ 20: బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్య ర్థిని గెలిపించాలని జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బూత్ లెవల్ కమిటీల ఏర్పాటుతో పాటు కమిటీల బాధ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అంతకుముందు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ ప్రధానకార్యదర్శులు దుర్గం అశోక్, వెంకటకృష్ణ, నియోజకవర్గ ఇన్‌చార్జీ అక్కల రమేష్, మండల ఇన్ చార్జీ నరేందర్‌రావు, నాయకులు మంత్రి సురేఖరామ య్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంటే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య అన్నారు. శనివా రం వెల్గనూర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీని వాస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సం జీవ్, అలిశెట్టి అరుణ్‌కుమార్, వంశీ, సత్యం, సంతో ష్, మనోహర్, కిషన్, నాగరాజు పాల్గొన్నారు.

కొండగట్టుకు హన్మాన్ భక్తుల పాదయాత్ర

బెల్లంపల్లి, ఏప్రిల్ 20: బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రామాలయం హనుమాన్ స్వాములు శనివారం ఉదయం కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. ఆలయ పూజారి మల్లోజ్జల రవిశర్మ ద్వారా ఇరుముడి కట్టుకుని కాలినడకన కొండగట్టుకు కాలినడకను ప్రారంభించారు.

ఆసుపత్రిలో డిప్యూటీ డీఎంహెచ్‌వో విచారణ



వివరాలు సేకరిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో, అధికారులు

కాగజ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 20 : కాగజ్‌న గర్‌లోని శ్రీ షైన్ ఆసు పత్రిపై శనివారం జిల్లా వైద్యాధికారులు విచా రణ జరిపారు. ఈ మేరకు ఆసుపత్రిలో ఉన్న ఉద్యోగులు, సిబ్బంది వివరాలను సేకరించారు. ఈ ఆసు పత్రిపై వచ్చిన పలు ఫి ర్యాదుల మేరకు తాము విచారణ చేపట్టినట్లు డి ప్యూటీ డీఎంహెచ్‌వో సీతారాం వివరించారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామని పేర్కొన్నారు. ఈ విచారణలో జిల్లా ప్రోగ్రాం అధికారి సునీల్‌రావు, సిద్ధార్థ, డీఈఎంవో నాగలక్ష్మి, ప్రశాంత్ తదితరులున్నారు.

మంత్రి సీతక్కపై ఆరోపణలు చేయటం సరికాదు



మాట్లాడుతున్న మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి

కాగజ్‌నగర్, ఏప్రిల్ 20: మంత్రి సీతక్కపై ఎమ్మెల్యే హరీష్‌బాబు తప్పుడు ఆరోపణలు చేయటం సరికాదని జడ్పీ మాజీచైర్మన్ సిడాం గణపతి అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడారు. నిత్యం ప్రజల సేవ కోసం కృషిచేసే మంత్రి సీతక్కపై నిరాధారణమైన ఆరోపణలు చేయటం మా నుకోవాలన్నారు. వెంటనే బహిరంగ క్షమాపన చెప్పాలన్నారు. లేనిపక్షంలో గిరిజనులంతా కలిసి పోరాడుతామని పేర్కొన్నారు. భూ ఆక్రమణలపై ఎమ్మెల్యే మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బెజ్జూరు మండలంలో పాల్వాయి రాములుకు భూమి విషయంలో ఏం న్యాయం చేశారని ప్రశ్నించా రు. సమావేశంలో గిరిజన సంఘాల నాయకులు గెడెం నగేష్, గోపాల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు

బెజ్జూరు, ఏప్రిల్ 20: ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబును విమర్శించేస్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని బీజేపీనాయకులు అన్నారు. శనివారం బెజ్జూరుమండలంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే పాల్వాయిహరీష్‌బాబు మాజీ ఎమ్మెల్యే కోనప్ప అనుచరులు చేస్తున్న అవినీతి అక్రమాలను బహిరంగ లేఖ ద్వారా మంత్రి సీతక్కకు వివరించారని అన్నారు. దీంతో కాంగ్రె స్‌నాయకులు ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేశారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు గత ప్రభుత్వహయాంలో చేసిన అవినీతి అక్రమా లను, భూదందాలను, అక్రమ ఆస్తులను కాపా డుకునేందుకు పార్టీ మారారని అన్నారు. అంత మాత్రనా ప్రజలువారిని నమ్మే పరిస్థితులు లేవ న్నారు. ఎమ్మెల్యే డాక్టర్‌పాల్వాయి హరీష్ బాబు కుటుంబం చేసిన సేవలను గుర్తించి ప్రజలు ఆయనను గెలిపించాన్నారు. సమావేశంలో బాలకృష్ణ,భిక్షపతి,తిరుపతి, దిగంబర్, రామయ్య, వసిఉల్లాఖాన్, రాకేష్, కిష్టయ్యమల్లేష్, కిషన్, గోపాల్,మహేష్, తిరుపతి, జనార్ధన్, రామయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా దేవభూషణం

ఆసిఫాబాద్ రూరల్,ఏప్రిల్ 20: ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా జిల్లాకేంద్రానికి చెందిన దేవభూ షణం ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని రోజ్‌గా ర్డెన్‌లో ఎన్నికల పరిశీలకుడు రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రావు, సీనియర్ నాయకులు అధి నాథ్,దేవేందర్, కిషన్‌రావుఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా దేవభూషణం, తాజు ద్దీన్ పోటీపడగా దేవభూషణం 46ఓట్లు రాగా 20ఓట్ల తేడాతో గెలుపొందాడు. ప్రధానకార్యద ర్శిగా తిరుపతి, కోశాధికారిగా రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం ప్రమాణస్వీకారం చేశారు.

మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

కెరమెరి, ఏప్రిల్ 20: మండలంలోని అనార్ పల్లి మాజీసర్పంచ్ రాథోడ్ శేషారావు శనివారం ఉట్నూర్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ క్యాక్రమాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్య క్షుడు విశ్వప్రాద్‌రావు, ఎమ్మెల్యే బొజ్జుపటేల్, శ్యాంనాయక్, ఎంపీ అభ్యర్థి సుగుణక్క తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవాన్ని జరుపుకోవాలి

దహెగాం, ఏప్రిల్ 20: అంగన్‌వాడీ కేంద్రాల వార్షికోత్సవాన్ని జరుపుకో వాలని కాగజ్‌నగర్ ఐసీడీఎస్ సీడీపీవో సురేఖ అన్నారు. శనివారం మండలం లోని పార్వతీపేట, ఐనం అంగన్‌వాడీకేంద్రాల్లో ఏర్పాటుచేసిన వార్షికోత్సవాలకు ఆమె హాజరై మాట్లాడారు. 3-5సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిస్తే వారికి చదువు చెప్తారన్నారు. అలాగే గర్భిణులు, బాలింతలకు, పిల్ల లకు పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌అనసూర్య,అంగన్‌వాడీటీచర్లురాజేశ్వరి,సుగుణ, కల్పనపాల్గొన్నారు.

పోలింగ్‌కేంద్రాలను పరిశీలించిన నోడల్ అధికారి

దహెగాం, ఏప్రిల్ 20: మండలంలోని పార్వతిపేట, పెసరికుంట, దహెగాం పోలింగ్ కేంద్రాలను పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారి అనీల్‌కుమార్ శనివారం పరిశీలించారు. పోలింగ్‌కేంద్రాల్లో ఫర్నీచర్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, తదితరాలు త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. ఆయనవెంట ఎంపీడీవో రాజేందర్, సిబ్బంది ఉన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమావేశం

కాగజ్‌నగర్, ఏప్రిల్ 20: కాగజ్‌నగర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవ నంలో ఆదివారం విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు జయదేవ అబ్రహం, కార్యదర్శి శివప్రసాద్ తెలిపారు. ఈ సమా వేశంలో సంఘం చేపట్టే కార్యక్రమాలు, సంఘ అభివృద్ధికి భవిష్యత్తులో తీసు కునే నిర్ణయాలు, తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. సభ్యులంతా విధిగా హాజరు కావాలని కోరారు.

పరిచయ కార్యక్రమానికి హాజరుకావాలి

కాగజ్‌నగర్, ఏప్రిల్ 20: అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటిలో 2023-24 సంవత్సరానికిగాను డిగ్రీలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు ఆదివారం పరి చయ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ప్రతీఒక్కరు తప్పకుండా హాజరు కావాలని కోర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ తెలిపారు. మొదటి సంవ త్సరం విద్యార్థులకు ఓపెన్ యూనివర్శిటీ తరగతులు, ప్రాక్టికల్స్‌పై అవ గాహణ కార్యక్రమాలు వివరిస్తామన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

సిర్పూర్(టి), ఏప్రిల్ 20: ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను భారీమెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ కోఆర్డి నేటర్ ఎంఎ లతీఫ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్‌షకీల్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రాష్ట్రంలో 14 సీట్లు వస్తాయ న్నారు. కార్యక్రమంలో నిజాముద్దీన్, మోహినుద్దీన్, అబ్దుల్ అఖిల్, రవిశంకర్, నదీం తదితరులు పాల్గొన్నారు.

వారసంతలో జోరుగా ప్రచారం

సిర్పూర్(టి), ఏప్రిల్ 20: మండల కేంద్రంలో శనివారం వారసంత సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ, బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు తరఫున ఆయా పార్టీల కార్యకర్తలు వాహనాల ద్వారా విస్తృతం ప్రచారం నిర్వహిం చారు. ఆయా పార్టీల హయాంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మైకులద్వారా జోరుగా ప్రచారం నిర్వహించారు.

కంచెను తొలగించిన అధికారులు



కంచెను తొలగిస్తున్న అధికారులు

పెంచికలపేట, ఏప్రిల్ 20: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎదుటగల భూమిని అక్రమణ చెర నుంచి అధికారులు విడిపించారు. కొంతమంది వ్యక్తులు భూమిని ఆక్రమించి చుట్టూ కంచె ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. శనివారం తహసీల్దార్ వెంకటే శ్వరావు, ఎంపీవో గంగాసింగ్, కార్యదర్శి చంద్రశేఖర్ కంచెను తొలగించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బూత్ స్థాయి బీజేపీ కార్యకర్తల సమావేశం



కరపత్రాలను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

పెంచికలపేట, ఏప్రిల్ 20: మండలం కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు మధుకర్ అధ్యక్షతన శనివారం మండల బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా బీజేపీజిల్లా కోశాధికారి అరుణ్‌లోయా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీఅభ్యర్థి గెలు పునకు కృషిచేయాలని, పార్టీని బూత్ స్థాయినుంచి బలోపేతం చేయాలన్నారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికలమేని ఫెస్టో కరపత్రాలను విడుదలచేశారు. కార్యక్ర మంలో నగేష్,రాజేష్, భుజంగ్ రావు, శ్రీని వాస్, కాంతారావు, గణపతి పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఒకరి ఆత్మహత్య

కాగజ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 20: కాగజ్‌నగర్ పట్టణంలో ని పెట్రోల్ పంపు ఏరియాకు చెందిన సత్యనారా యణ(50) శనివారం ఆత్మహత్య చేసుకున్నట్లు టౌన్ ఎస్సై మహేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. సత్యనారాయణ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నాడు. పెట్రోల్ పంపు ఏరియాలోని ప్రధాన రోడ్డులో సత్యనారాయణ హార్డ్‌వేర్ షాపు నడుపుతున్నాడు. వ్యక్తి గత కారణాలు, అనారోగ్య సమస్యలతో షాపులోని వెనుకరూంలో ఒంటిపై ఆయిల్ పోసుకొని నిప్పంటిచు కోగా స్థానికులు, కుటుంబ సభ్యులు సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

తాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు

జైనూర్, ఏప్రిల్ 21: జిల్లా లో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరందించేందుకు చర్యలు చేప ట్టాలని అదనపుకలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. మండలం లోని డబోలి గ్రామపరిధిలోని షేకుగూడగ్రామాన్ని శుక్ర వారం రాత్రి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మిషన్‌భగీరథ నీటి సరఫరాను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామస్థుల కోరికమేరకు సోయం రాంబా యికి చెందిన వ్యవసాయబావినుంచి తాగు నీరందించేం దుకు రెండు ప్లాట్‌ఫారంలు, 2కెఎల్ సామర్థ్యం కలిగిన రెండు సింథెటిక్ ట్యాంకుల ద్వారా తాగు నీరందించెందుకు చర్యలు చేపట్టారు. దీంతోగ్రామస్థులు హర్షంవ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ మేస్రంనాగోరావ్, మాజీ ఎంపీటీసీ మేస్రం మక్కు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు

జైనూర్, ఏప్రిల్ 20: త్వరలో నిర్వహించ నున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రంసుగుణ గెలుపే లక్ష్యంగా కార్యక ర్తలు పనిచేయాలని డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావ్ కోరారు. మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావ్ మాట్లా డుతూ కాంగ్రెస్‌పార్టీకి భారీస్పందన లభిస్తోంద న్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్‌స్థానాన్ని కాంగ్రె స్‌పార్టీ భారీమెజార్టీతో కైవసం చేసుకోవం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్‌ముకీద్, బాలేష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ రమేష్, దత్తకాంబ్లే పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో పాల్గొనాలి

కెరమెరి, ఏప్రిల్ 20: ఉపాధిపనుల్లో జాబ్ కార్డులు కలిగిన ప్రతీఒక్కరు పాల్గొనాలని ఎంపీడీవో కృష్ణారావు అన్నారు. శనివారం ఐనం, కోటారి, భీమన్‌గొంది గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం ఐనం, భీమన్‌గొంది గ్రామాల్లో ఉపాధిపనుల్లో కూలీల హాజరు తక్కువగా ఉండడంతో గ్రామ స్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. జాబ్‌కా ర్డులు కలిగిన ప్రతీఒక్కరు పనుల్లో పాల్గొనాల న్నారు. కార్యక్రమంలో ఏపీఎం మల్లయ్య, కార్యదర్శి బొజ్జిరావు, ఎఫ్‌ఏచంద్రు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు



కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 20: కాగజ్‌న గర్ పట్టణంలో శని వారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయు డు పుట్టిన రోజు వేడుకలు నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆదిలాబాద్ పార్లమెంటు కన్వీ నర్ గుళ్లపల్లి ఆనంద్ మాట్లాడుతూ నిరూపే దల కోసం ఎనలేని సేవలు చేస్తున్న చంద్ర బాబు నాయుడు మరిన్ని పదవులు అదిరోహిం చాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి సంబ రాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పెరుగు ఆత్మరాం, చల్లూరి శంకర్, రాష్ట్ర బీసీ నాయ కుడు దేవేందర్, ఎల్.మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

అంబలి పంపిణీ



అంబలి పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 20: ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్‌చౌక్‌లో శనివారం లయన్స్ క్లబ్‌అధ్యక్షుడు ఉబెద్ బీన్ యాహియా ఆధ్వర్యంలో అంబలి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి శంకర్, డైరెక్టర్ వెంక టరమణ రెడ్డి, శంకర్, వినాయక రావు, సభ్యులు విశాల్ పాల్గొన్నారు.

పట్టణ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ సురేష్‌కుమార్

ఆసిఫాబాద్, ఏప్రిల్ 20: జిల్లాకేంద్రంలోని పట్టణ పోలీసుస్టేషన్‌ను శనివారం ఎస్పీ సురేష్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసుస్టేషన్‌లో కేసులకు సంబంధించిన ఫైళ్లను,రికార్డులను పరిశీలించారు.పోలీసుస్టేషన్‌లో సీసీటీఎన్ఎస్‌లో ఎఫ్ఐఆర్ చార్జిషీట్ తదితరాలను పరిశీలించారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారిసమస్యలను ఓపికగావిని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఫిర్యాదను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆయనవెంట సీఐ సతీష్, ఎస్సై ప్రవీణ్ ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

బెజ్జూరు, ఏప్రిల్ 20: కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి సుగుణ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శనివారం బెజ్జూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి కార్యకర్తలకు కలిశారు. అనంతరం బెజ్జూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నాయని, గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. చేతి గుర్తుకు ఓటేసి పార్లమెంట్ అభ్యర్థి సుగుణక్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈనెల 27న బెజ్జూరు మండలకేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎంపీ అభ్యర్థి సుగుణక్క రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రావి శ్రీనివాస్, శ్రీవర్ధన్, శంకర్, బషరత్ ఖాన్, జగ్గాగౌడ్, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

మండుతున్న ఎండలు

- భానుడి ప్రతాపానికి జనం విలవిల
- మధ్యాహ్నం ఎండ.. సాయంత్రం వడగాలులు
- 44 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో రోడ్లన్నీ నిర్మానుష్యం
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 20: భానుడు భగ్గుమంటున్నాడు. ఉదయం తొమ్మిది నుంచే ఎండ సుర్రుమంటోంది. మధ్యాహ్నం నేలపై నిప్పుల వాన కురిసినట్లుగా ఉంటోంది. రహదారులన్నీ జన సంచారం లేక బోసిపోతున్నాయి. వారం రోజులుగా ప్రచండ భానుడి ప్రతాపానికి జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఎండల తీవ్రతకు తోడు ఉక్కపోత, వడగాలులతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. బయట అడుగు పెట్టాలంటేనే జంకుతున్నారు. అంతేకాకుండా ఉష్ణోగ్రతకు వన్యప్రాణులు సైతం అల్లాడి పోతున్నాయి. మూడురోజులుగా జిల్లాలో 43 నుంచి 44డిగ్రీల సెల్సియస్‌తో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డీహైడ్రేషన్‌కు లోను కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మరికొన్ని రోజులు ఇలాగే ఉంటుందని అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు..

వాహనదారులతో రద్దీగా ఉండే రోడ్లన్నీ ఎండ తీవ్రతకు ఖాళీగా కన్పిస్తున్నాయి. ఎండ తీవ్రతకు వాహనదారులు రోడ్డెక్కాలంటే జంకుతున్నారు. మధ్యాహ్నం రోడ్లపైకి రావాలంటే వాహనదారులు వెనకంజ వేస్తున్నారు. మరికొన్ని రోజులు ఎండలు ఇలాగే ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

వడదెబ్బ అంటే..

శరీరం అధిక ఉష్ణోగ్రతకు గురైనప్పుడు శరీరంలో నాడీ సమస్యలు ఉత్పన్నమవుతాయి. సాధారణంగా మానవశరీరంలో 70శాతానికిపైగా నీరు నిలువ ఉండాలి. వేసవిలో చెమట రూపంలో నీటి శాతం తగ్గిపోయి నాడులు సరిగ్గా పనిచేయవు. శరీరంలో జరిగే రసాయన చర్యలతో అధికంగా వేడి ఉత్పత్తి అవుతుంది. ఎక్కువగా చెమట రూపంలో నీరు బయటికి పోవడం, శరీరానికి ఎక్కువ వేడిమి తాకడంతో డీహైడ్రేషన్‌తో ఊపిరితిత్తులు సరిగా పని చేయక బాధితులు వాంతులు చేసుకుంటారు. శరీరంలో ఉన్న వేడితో విరేచనాలు అయి అపస్మారక స్థితికి చేరుకునే అవకాశం ఉంటుంది. దీనినే సాధారణ భాషలో వడదెబ్బ అని వైద్యులు చెబుతున్నారు.



ఆసిఫాబాద్‌లో నిర్మానుష్యంగా మారిన రోడ్లు



వడదెబ్బ లక్షణాలు..

- శరీరంలో ఉష్ణోగ్రత తీవ్రంగా పెరుగుతుంది.
- తలనొప్పి ఉంటుంది.
- నాడి వేగంగా కొట్టుకుంటుంది.
- నాలుక ఎండిపోతుంది.



రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..

జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. నాలుగు రోజులుగా భానుడు ఉగ్రరూపం దాల్చడంతో ఉష్ణోగ్రతలు గరిష్టస్థాయికి చేరుకుంటున్నాయి. శనివారం 44.3 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరుకుంది. ఉదయం 9నుంచి సాయంత్రం 5 దాక ఎండ ప్రతాపం చూపుతున్నది. రాత్రి 8 గంటలు దాకా వడగాలుల ప్రభావం ఉం టోంది. అర్ధరాత్రి వరకు వేడిగాలులు కొనసాగుతున్నా యి. ఇంట్లో ఉన్న సామగ్రి సైతం ఎండ వేడికి భగ్గుమంటోంది. ఎండలతతో ప్రజలు ఇబ్బందులకు గురవు తున్నారు.

తేదీ	గరిష్ట	కనిష్ట
ఏప్రిల్-15	40.9	25.6
ఏప్రిల్-16	41.0	26.2
ఏప్రిల్-17	41.4	26.5
ఏప్రిల్-18	41.6	27.3
ఏప్రిల్-19	43.0	30.4
ఏప్రిల్-20	44.3	30.6

- శరీరంలో నీటిశాతం తగ్గిపోతుంది.
- పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక దశకు చేరుతారు.
- వాంతులు, విరేచనాలు, దడ, ఆయాసం వస్తుంది.

ప్రథమ చికిత్సలు..

- వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లటి నీడ ఉండే ప్రమాదేశానికి చేర్చాలి.
- శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థితికి వచ్చేలా చల్లనినీటిలో ముంచిన గుడ్డతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలి.
- వడదెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, చల్ల, కొబ్బరినీళ్లునిమ్మరసం, గ్లూకోజ్, ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం(ఓఆర్ఎస్) తరుచూ తాగించాలి.
- పరిస్థితిని బట్టి చికిత్స చేయాలి.
- ప్రథమ చికిత్స అనంతరం దవాఖానకు తరలించాలి.

పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఏప్రిల్ 20: జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణను అధికారులు సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్ దీపక్ తివారి, జిల్లాపంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లతో కలిసి అదనపు పంచాయతీ అధికారులు, మున్సిపల్ అధికారులతో జిల్లాలో పారిశుధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో ప్రతిరోజు పారిశుధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలన్నారు. పారిశుధ్య సిబ్బంది విధులకు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. విధులపట్ల అలసత్వం నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సేకరించిన చెత్తలో ఉపయోగపడే వాటిని వేరుచేసి కంపోస్టు షెడ్‌కు తరలించాలన్నారు. ఎరువులు, ఫాంపాండ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి అయినందున జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు సైతం తాగునీరు అందే విధంగా చూడాలని అన్నారు. నీటి సరఫరాకు అవకాశం లేని ప్రాంతాల్లో ప్రయత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. మండల పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెరువులు, కుంటల్లో పూడికతీత పనులను త్వరగా పూర్తి చేయాలి..

జిల్లాలోని చెరువులు, కుంటలు, కాలువల్లో పూడికతీత పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా నీటిపారుదల శాఖాధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, కుంటలు, కాలువల్లో పూడికతీత పనులను త్వరగా పూర్తి చేసేలా అధికారులు కృషిచేయాలని తెలిపారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల నిర్మాణం, నీటిపారుదల ప్రాజెక్టుల్లో నీటి మట్టం, పెండింగ్ పనులపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు.

జిల్లాలోని రైతులు సాగునీటి కోసం ఎలాంటి ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఉపాధి హామీ కింద జిల్లాలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నందున నీటిపారుదల శాఖ అధికారులు తమ శాఖ పరిధిలోని అభివృద్ధిపనలను పూర్తి చేసుకోవాలని సూచించారు. సమావేశంలో నీటిపారుదలశాఖ ఈఈలు గుణవంతరావు, ప్రభాకర్, డీఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

వంతెన పనులను అడ్డుకున్న బీట్ ఆఫీసర్

- గిరిజనుల ఆందోళన
- బీట్ ఆఫీసర్ ఘెరావ్



బీట్ ఆఫీసర్‌ని ఘెరావ్ చేస్తున్న గ్రామస్థులు

వాంకిడి, ఏప్రిల్ 20: మండలంలోని మారెపల్లి గ్రామ సమీపంలోని ఒర్రెపై శనివారం గుత్తేదారు వంతెన నిర్మాణపుపనులను ప్రారంభించేందుకు యంత్రాలను తీసకురాగా అనుమతులు లేవని బీట్‌అధికారి శ్రీనివాస్ అడ్డుకున్నారు. ఈ విషయం తెలుకున్న సర్కెపల్లి, మారేపల్లి, సాకిడిగుడ, లైన్‌గూడ గ్రామాలకు చెందిన ప్రజలు వంతెన వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. పనులు నిలిపివేసిన బీట్ అధికారి శ్రీనివాస్ అక్కడే ఉండడంతో అతన్ని ఘెరావ్ చేశారు. ఉన్నతాధికారులు వచ్చేంతవరకు బీట్ అధికారిని వెళ్లనిచ్చేదిలేదని భీష్మించి కూర్చున్నారు. ఈ విషయం తెలుకున్న అడిషనల్ రేంజ్ అధికారిని సరోజ రాణి, సెక్షన్‌అధికారి లక్ష్మణ్ ఘటనాస్థలానికి చేరుకుని ప్రజలతో మాట్లాడారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గిరిజనులు ఆందోళనను విరమించారు.

ప్రశ్నించే గొంతులను రక్షించుకునే బాధ్యత అందరిదీ

- టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి రవికుమార్



'అలుపెరుగని పోరాటం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 20: దేశంలో ప్రశ్నించే గొంతుకలను రక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ఆదివాసీ గిరిజనసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బదారి రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్‌లో కేవీపీఎస్ జిల్లాకార్యదర్శి దినకర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రబీర్ పుర్కాయస్థ అంగ్లంలో రాసి బోడపట్ల రవీందర్‌చే తెలుగులోకి అనువాదం చేసిన 'అలుపెరుగని పోరాటం' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రబీర్ పుర్కాయస్థ జర్నలిజం ద్వారా ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపగా ఆయనపై ఉపా కేసు పెట్టి అరెస్టుచేయడం దారుణమన్నారు. దేశంలో పది సంవత్స రాల్లో ఇటువంటి సంఘటనలు ఎన్నో జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, టీకానంద్, కార్తీక్, మాలశ్రీ, శ్రీనివాస్, రాజన్న, రవీందర్, అశోక్, మారుతి, సురేష్, సాయిరాం, తిరుపతి, కృష్ణ, కృష్ణమాచారి, ఆనంద్, శ్రీనివాస్, పవన్‌కుమార్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి జాతరకు వేళాయె

- భక్తుల కొంగు బంగారం దేవి ఆలయం
- ఈ నెల 23, 24 తేదీల్లో జాతర

రెబ్బెన, ఏప్రిల్ 20: రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో కొలువైన శ్రీకనకదుర్గాదేవి స్వయంభూ మహంకాళి అమ్మవారి జాతరకు వేళయింది. ఈనెల 23,24తేదీల్లో జారతను నిర్వహించనున్నారు. ఇందుకు ఆలయం ముస్తాబైంది. అమ్మవారు వెలిసిన రోజును పురస్కరించుకొని రెండ్రోజులపాటు జాతర నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్యారికేడ్లుఏర్పాట్లు చేశారు. అలాగే మంచినీటి వసతి కల్పించారు. వీటితో పాటు విద్యుత్ దీపాలను అలంకరించారు. అడవికివెళ్లే కాలిబాటలో స్వయంభూ అమ్మవారిగా మహంకాలి దేవి అమ్మవారి విగ్రహం ఉండగా, ప్రజలు పూజలు చేసే వారు. అడవికి వెళ్లేటప్పుడు ఏ ఆపదా కలుగకుండా ఉండాలని అమ్మవారిని మొక్కేవారు. దీంతో అమ్మవారు చల్లగా చూసేదని ఈ ప్రాంతవాసుల నమ్మకం. కాలక్రమేణా ఆలయంగా వెలియటంతో భక్తుల రద్దీ అధికమైంది.



జాతరకు ముస్తాబైన మహంకాళి ఆలయం

అమ్మవారి కృపతోనే ఆలయ నిర్మాణం..



- దేవర వినోద్, ఆలయ అర్చకుడు

శ్రీకనకదుర్గాదేవి స్వయంభూ మహంకాళి అమ్మవారి కృపతోనే ఆలయ నిర్మాణం సాధ్యమైంది. ఆలయానికి వచ్చే భక్తులు అందించిన చిన్నచిన్న సహకారాలతో ఆలయాన్ని ఇంత గొప్పగా తయారుచేయగలిగాం. జాతరలో అమ్మవారి కళ్యాణం, బోనాలు, బలిదానం, ఊరేగింపు, పల్లకిసేవ నిర్వహిస్తాం.

హనుమాన్ ఆలయంలో ఆత్రం సక్కు పూజలు



పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 20: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా బీఫాం తీసుకున్న తరువాత జిల్లాకేంద్రానికి వచ్చిన ఆపార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు జిల్లా కేంద్రం లోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల23న నిర్వహించే హను మాన్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆత్రం సక్కును ఆశీర్వదించారు. కార్యక్ర మంలో నాయకులు జాలింషా, వెంకటేశ్వర్లు, వివేక్, వెంకన్న, రాధాకృష్ణ, శ్రీనివాస్, మధు, సురేందర్ పాల్గొన్నారు.

ఆత్రం సక్కును గెలిపించాలి

సిర్పూర్(యు) , ఏప్రిల్ 20 రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీమెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తోడ్సం ధర్మారావ్ కోరారు. మండలకేంద్రంతోపాటు మహాగాం, సిర్పూర్(యు) తదితర గ్రామాల్లో నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అమలుచేసిన సంక్షేమకార్యక్రమాలను వారు ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటేసి భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులుజాలీంషా, అర్క నాగోరావ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్, ఏప్రిల్ 20: డీఎస్సీ, గ్రూప్‌ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడిన నేపథ్యలో నిరుద్యోగ దివ్యాంగుల కోసం ఉచితకోచింగ్‌ను అందిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి భాస్కర్ ఒకప్రకటనలో తెలిపారు. ప్రైవేటు కోచింగ్ సెంటర్లలో చదువుకునే స్థోమతలేని నిరుద్యోగులు హైదరా బాద్‌లోని శ్రీమతిదుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా సాంకేతికశిక్షణసంస్థలో కోచింగ్‌ని ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కోల్పోయిన, నిరుపేద కుటుంబాలకు చెందిన, అణచివేతకు గురైన, దివ్యాంగులు ఈనెల25లోగా జిల్లాసంక్షేమశాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మిగితావివరాలకు 9491460658ను సంప్రదించాలన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 20: ఈనెల 14నుంచి ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు శనివారం ముగి శాయి. వారోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఒక్కో ప్రదేశంలో అగ్నిమాపక నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ముగింపు రోజున జిల్లాకేంద్రంలోని ఫైర్‌స్టేషన్‌లో లీడింగ్‌ఫైర్‌మెన్ ఆధ్వర్యంలో కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది నర్సింగ్‌రావు, మహేష్, రాము, తులసీదాస్, తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల హక్కులు సాధించి పెట్టింది ఐఎన్టీయూసీనే

మందమర్రి టౌన్, ఏప్రిల్ 20: సింగరేణిలో కార్మికుల సంక్షేమంతోపాటు హక్కులు సాధించి పెట్టిన ఏకైక యూనియన్ ఐఎన్టీయూసీ మాత్రమేనని ఆ యూనియన్ కేంద్రకమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవిభూమయ్య, జిల్లాఅధ్యక్షుడు నరేందర్ పేర్కొన్నారు. శనివారం మందమర్రి ఏరియాలోని కేకే5గని వద్ద నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. 21నకార్మిక క్షేత్రమైన గోదావరిఖనిలో తమయూనియన్ మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభలకు కార్మికవర్గం పెద్ద ఎత్తున తరలిరావాలని పేర్కొన్నారు. నూతనగనుల ఏర్పాటుతోపాటు నిరుద్యోగ నిర్మూలనకు ఈ సభలో తీర్మానాలు ఉంటాయన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో భిక్షపతి, మాచర్ల సంపత్, రాజేందర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందున్నాం

రెబ్బెన, ఏప్రిల్ 20: సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో ఏఐటీయూసీ ముందు ఉందని బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఉపాధ్యక్షుడు మొగిలి అన్నారు. శనివారం గోలేటి టౌన్‌షిప్‌లోని ఎఎల్ మహేంద్రభవన్‌లో ఏఐటీయూసీ కార్యకర్తలనుద్దేశించి వారు మాట్లాడారు.గుర్తింపు కార్మికసంఘం ఎన్నికల సందర్భంగా ఏఐటీయూసీ ఇచ్చిన హామీలను పూర్తిగా పరిష్కరించటానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు రాజేష్, చంద్రశేఖర్, ఆనంద్ పాల్గొన్నారు.

జీఎం కార్యాలయం ఎదుట కార్మికుడి ఆందోళన



ఆందోళన చేస్తున్న రమేష్

శ్రీరాంపూర్, ఏప్రిల్ 20: తన విషయంలో పదోన్నతి ఇవ్వకుండా పర్సనల్ విభాగం ఉన్నతాధికారి, ఎస్టేట్స్ అధికారులు కక్షసాధిస్తున్నారని ఆర్కే6గని కార్మికుడు (ఎలక్ట్రీషియన్) పేరం రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీఎం కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, 2019లో ఓనిర్మాణం విషయంలో తాను వారించగా, ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది విధుల్లో ఉండగా అడ్డుకున్నానని ఆరో పిస్తూ తనకు చార్జిషీట్ జారీచేశారన్నారు. ఆ విషయంలో తాను సంజాయిషీ రాసిఇచ్చినా, ఆ చార్జిషీట్‌ను కొన్నిసంవత్సరాల పాటు పెండింగ్‌లో పెట్టారన్నారు. ఓకార్మికుడి సమస్య పరిష్కరించాలని గతంలో కోరినందుకు, ఆగస్టు15 ఉత్సవాలకు యూనియన్ నాయకులు అందరిని పిలవాలని అని అడిగినందుకు మళ్లీ చార్జిషీట్ జారీచేశారన్నారు. తనకు 2021లో రావాల్సిన ప్రమోషన్‌ను చార్జిషీట్లు సాకుగా చూపుతూ నిలిపివేస్తున్నారని ఆరోపించారు. ఈవిధానం సరికాదని, తనకుపదోన్నతి కల్పించి న్యాయం చేయాలని కోరారు.

ఆరోపణలను ఖండించిన అధికారుల సంఘం..

పేరం రమేష్ అనేఆర్కే6గని కార్మికుడు (ఎలక్ట్రీషియన్) చేసిన ఆరోపణలను శ్రీరాంపూర్ ఏరియా అధికారుల సంఘం కార్యదర్శి చంద్రశేఖర్ ఒకప్రకటనలో ఖండించారు. జీఎం కార్యాలయం ఎదుట ధర్నాచేసిన పేరంరమేష్ డీజీఎం (పర్సనల్), ఎస్టేట్స్ అధికారుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యక్తిగత ఆరోపణలకు పాల్పడుతున్నాడన్నారు. సింగరేణిలో పనిచేసే అధికారులు నియమ, నిబంధనలు పాటిస్తూ తమ ఉద్యోగబాధ్యతలు నిర్వర్తిస్తారు తప్ప ఎవరినీ వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురిచేయరన్నారు. సింగరేణి సంస్థ, అధికారుల ప్రతిష్టను దెబ్బతీసేలా ఉద్యోగులు వ్యవహరించ వద్దని ఆయన కోరారు.

విజేతలకు బహుమతులు పంపిణీ

శ్రీరాంపూర్, ఏప్రిల్ 20: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్‌టోర్నమెంట్ విజేతలకు శనివారం బహుమతులు అందించారు. ఆర్కే6గని ఉద్యోగులకు పోటీలు ఏర్పాటు చేయగా, సీరిలే జట్టుపై బీరిలే జట్టు విజయం సాధించింది. గెలుపొందిన జట్టుకు గని మేనేజర్ ఈ తిరుపతి ట్రోఫీని అందించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రక్షణాధికారి శ్రీనివాస్, ఇంజనీర్ మహేష్, సంక్షేమాధికారి సునీల్ కుమార్, బీ రిలేఅండర్ మేనేజర్ ప్రశాంత్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.